Theosophical College
magazine
V 7. No. 1 October 19[illegible]

JL
QM, E4, m216.m N3
N38
191380

THE
THEOSOPHICAL COLLEGE
MAGAZINE

Edited by

H. SUNDER RAO

MADANAPALLE

October—1938

The Theosophical College Magazine

Vol. VII OCTOBER 1938 No. 1

7 - MAR 1939

We pursue Beauty but not unthriftily,
And Knowledge but not unhealthily.
Thucydides.

Editorial Board

P. Narasimhachary, M. A., L. T. (*President.*)
H. Sunder Rao, M. A. (*Editor-in-chief.*)
E. N. Subrahmanyam, M. A., B. L.
Dr. D. Gurumurti, M. A., Ph. D.
B. Lakshmana Rao, M. Sc.
D. V. Krishnamurti, M. A.

CONTENTS

Page.

1. The Ins and Outs of Education
   By Dr. J. H. Cousins 1
2. The Individual and the Moral Order
   By " S " 3
3. Tomorrow's Music
   By Mrs. Margaret E. Cousins, B. Mus. 6
4. Forests and Agriculture
   By V. S. Krishnaswamy, I. F. S. 10
5. The Cinema
   By K. Mohamed Hussain (III Class) 17
6. A Note on the Architectural Beauties of Temples at Belur, Halebid and Somanathapur, Mysore Province
   By " X " 20
7. My Talisman
   By B. Ramachandran (IV Class) 23
8. "Round the World in Less than Quarter of an Hour"
   By V. V. Subba Rao, B.A., B.Ed. 26
9. On Entering the College
   By V. S. Lakshminarayana Sastry (III Class) 33
10. A Few Scientific Prophecies
   By B. Lakshmana Rao, M. Sc. 36
11. The Bhagavatgita : A Student's Point of View
   By J. Venkatanarayana Rao (I Class) 40
12. Daydreams *(Poem)*
   By K. T. Krishnaswami 43
13. The Necessity for Socialism
   By M. Rajah Reddy (III Class) 45
14. Buddhist Contacts
   By P. N. Chary, M. A., L. T. 49
15. Education and Studentship in Hindu India
   By O. Krishnamurti (III Class) 51
16. Echoes from Besant Hall 55
17. Books Old and New 62
18. Editorial 69
19. College Notes and News 74
20. College Associations 79
21. Tamil (விதவைகளின் நிலைமை)
   By T. Dorai Raj (I Class) 87
22. Appendix

191380

The junior football field is full of activity this year and many have begun to play the game. Those who have been playing only minor games like tenikoit and volley-ball are being encouraged to take to more vigorous games and exercises like basket-ball, Roman Rings, trapeze, parallel-bars etc. Tennis and teni-koit are as usual popular with the lady students of the College, and the membership of the Boys' tennis courts has gone up this year. In addition to many matches (a list is given below) that we played this term with outside teams, we also had a number of intra-mural matches as between classes and between " freshmen " and " seniors ". There is on the whole an improvement upon the previous years in regard to the quality of our players in the various teams, as many of our old stalwarts have re-joined the College in the B. A. class. Our foot-ball team is decidely better than in the previous years, while our hockey team is quite capable of giving a good account of itself in any match. Cricket has many enthusiastic votaries and promises to be a valuable item in our athletic programme this year. Our Captains are now faced with the difficulty of choosing their teams from among a very large number of really "qualified" players, instead of having to go about to " make up " their teams. We are naturally proud of this and hope to keep up the good reputation of our College in the sphere of physical culture.

The following are the office-bearers and Captains of the Association for the year 1938—1939 :—

President—Principal P. Narasimhachary, M. A., L. T.
Secretary—Sri K. B. Harikrishna.

	Captain.	Vice-Captain.
Hockey:	**V. Narasimham (IV Class).**	**B. Rajagopalachar (III Class).**
Foot-ball:	**V. E. Varughese (IV Class).**	**S. H. Muddukrishna (III Class).**
Cricket:	**G. Gopala Rao (II Class).**	**S. Raghavendra Rao (III Class).**
Basket-ball:	**C. Venkata Reddy (II Class).**	**T. Dorairajan (I Class).**
Tenikoit:	**G. R. Krishnamurti (II Class).**	**K. Mohamed Husain (III Class).**
Volley-ball:	**S. Krishnamurti Rao (II Class).**	**A. Sadasiviah (I Class).**
Badminton:	**J. Raghu Varma (II Class).**	**D. Gurumurti Chetty (I Class).**
Indian Games:	**G. Ramachandra Reddy (IV Class).**	**R. Venkataramana (I Class).**
Tennis:	**K. Koothappan (II Class).**	**K. Purushottama Reddy (III Class).**
Ladies' representative on the Association:		**Miss A. N. Machamma (III Class).**

Physical Culture Studio—Captain : **C. Venkata Reddy (II Class).**
Vice Captain : **K. Narasimha Rao (III. Class)**

Date.	Match.	Teams.	Winners.	Score.
22—7—38	Dr. Cousins Birth-day Hockey-match	Freshmen & Seniors	Seniors	2:0
23—7—38	Cricket	College & Rishi Valley	College	44 runs and 5 wickets
23—7—38	Hockey	College & Rishi Valley	College	4:0
26—7—38	Foot-ball	College & Town Team	College	3:1
29—7—38	Basket-ball	B. A. & Intermediate	B. A.	7:4
3—8—38	Hockey	College & Town Team	College	4:0
5—8—38	Volley-ball	"Freshmen" & "Seniors"	Seniors	2:1
6—8—38	Cricket	College & Town Team	College	134:110
9—8—38	Foot-ball	"Freshmen" & "Seniors"	Seniors	3:1
21—8—38	Junior Foot-ball	College "A" & "B" Teams	Draw	1:1
28—8—38	Cricket	College & Combined Rishi Valley Team	Rishi Valley	73:44
28—8—38	Hockey	" "	College	4:0
31—8—38	Hockey	College & Town Team	College	3:2
1—9—38	Tenikoit	B. A. & Intermediate	B. A.	6:4 & 6:0
4—9—38	Cricket	College & Town	Draw	Time
7—9—38	Hockey	College "B" & T. H. School	School	1:0
9—9—38	Volley-ball	" "	College	3:0

K. B. Harikrishna,
Secretary.

OUR EXCHANGES

The Lingaraj College Miscellany, Belgaum.
The Madras Christian College Magazine, Madras.
A Government College Miscellany, Mangalore.
The Scholar, Palghat.
The National College Magazine, Trichinopoly.
The Rajahmundry Arts College Magazine, Rajahmundry.
Mrs. A. V. N. College Magazine, Vizagapatam.
The Kishori Raman College Magazine, Muttra.
The Hindu Theological High School Magazine, Madras.
The Malabar Christian College Magazine, Calicut.
The Zamorin College Magazine, Calicut.
The Ceded Districts College Magazine, Anantapur.
The Loyola College Annual, Madras.
The St. Aloysius College Annual, Mangalore.
The Maharajah's College Magazine, Ernakulam.
The Kumbakonam College Magazine, Kumbakonam.
The Madanapal, Theosophical High School, Madanapalle.
The Maharajah's College Magazine, Vizianagaram.

விதவைகளின் நிலைமை

By T. Dorairaj, 1st Class.

உலகத்தின்கண் பல நூற்றாண்டுகளாக, ஏன், — படைப்புக்காலந் தொட்டே, மனிதப் பிறப்பில் யாதொரு ஏற்றத் தாழ்வுமின்றி, மனித உரிமை ஒவ்வொருவருக்கும் அவரவரது சமுதாயத்தினில் சுதந்திரத்துடனும், சகோதரத் தன்மையுடனும் கிடைக்க வேண்டுமென மனித வர்க்கம் போராடியிருப்பதை நாம் சரித்திர வாயிலாக அறிகிறோம். நம் நாட்டிலே நம் மக்களுக்குச் சுதந்திரம் இருத்தல் வேண்டுமென அரசியல் சிர்திருத்தக்காரர்களும், 'தீண்டாமை ஒழிக' 'ஜாதி வேற்றுமை வீழ்க' என சமூக சிர்திருத்தக்காரர்களும் போராடுவதைப் பார்த்துவருகிறோம். ஆனால் மக்கள் கூட்டத்தில் ஒரு பகுதியினராகிய பெண்மக்கள் வீணே அழிந்து பருவத்தைப்பற்றி எவருமே கவலை கொள்ளுவதைக் காணோம். இதனை அறிந்துதான்,

"பால்ய விதவைகளைக் கட்டாயப்படுத்தி வைத்திருப்பது, இயற்கைக்கு விரோதமான காரியம். விதவைத்தன்மை என்பது எவ்விதத்திலும் ஒரு தர்மமாகாது" என்றார் மகாத்மா காந்தியடிகள்.

சிந்தனைசக்தியும், பகுத்தறிவும் தனக்கே உரியது என்று போற்றும் மனிதப் பிறவியாகிய ஆண் பெண் என்னும் இருபாலரும் அறிவு உலகத்தில் ஒருவர் மற்றொருவருக்குத் தாழ்ந்தவரல்ல என்பதனை மறுத்தற்கியலுமோ? இயலாது. இயற்கைக்கு மாறாய, அங்க அமைப்பிலன்றி அறிவின் பெருக்கிலோ, வீரத்தின் மாண்பிலோ, கற்பின் திறத்திலோ, குணத்தின் நெறியிலோ ஆண் பெண்களுக்குள் ஏற்றத்தாழ்வான வேற்றுமை காண முடியுமோ? ஆண் மக்களுக்குள் வாய்மையால் வசையில் புகழ் படைத்தவனிருப்பின் பெண்டிருள்ளும் கற்பின் திண்மையில் கடவுட்தன்மையடைந்தவர் உளர். ஆடவருள் ஆண்மையற்றவனிருப்பின், பெண்டிருள்ளும் பேதையர் உளர். இயற்கையமைப்பு இவ்வாறிருக்க, ஆணவம் படைத்த ஆணுலகம், கருணையோடு பொறை பூண்டு இனிமையோடிலங்கும் பெண்ணுலகினை அடிமைப்படுத்திவருவது முறையோ?

காலமெல்லாம் இல்லறத்திலும், சிற்றின்ப இச்சையிலுமே கழித்த, நரையுற்று மூப்படைந்த, முதியோனாயினும் தன் மனைவி இறந்துபட்டவுடன் இவன் சுகமடைய மறு மணம் புரிய முயலுகின்றான். அதுவும், எழிலும் யௌவனமும் ஒருங்கே அமையப்பெற்ற ஓர் இள மங்கையைத் தன் வாழ்க்கைத் துணைவியாகக் கொள்ளுகிறான். ஆனால் ஓர் நங்கை கணவனை இழந்து

விட்டால், அவள் பதினாறு வயது நிரம்பாத பாவையேயாயினும் உலகம் யாது என்று அறியாத உத்தமியாயினும் அந்தோ! தன் வாழ்விழந்து, மனம் மடிந்து வாடி வதங்கும் காட்சியைப் பார்த்து வருகிறோம். என்னே! அநியாயம். பல்லாண்டு பல்லாண்டுகளாக வந்த ஹிந்து சமுதாயத்தில் தங்கள் சமூகம் இழிவடைந்து வருவதைப் பார்த்தும் தத்துவம் பேசும் ஆணவ உலகத்தவரே! இது ஓர் விதத்தற் கொலையாகவில்லையா?

முற்காலத்தில் கணவனைப் பறிகொடுத்த பெண்கள் உடன்கட்டை ஏறுதல் வழக்கமாயிருந்தது. ஆனால் உடன்கட்டை ஏறுவதோ ஒருநாள் துன்பம்; விதவையாய் வழ்வதோ வாழ்நாள் முழுவதும் தாங்க முடியாத சித்திரவதைக் கொப்பான பெருந் துன்பம். தன் தோள்துணைவியை இழந்த முதியோன் வேறு மணம் செய்துகொள்ளலாம். ஆனால் தன் துணைவனை இழந்த—மகப்பேறு பெறாத—இல்லற இன்பத்தினை நுகராத இளம் பெண்கள்கூட மறுமணம் செய்துகொள்ளக் கூடாது என்பது என்ன கொடுமை. இது நிற்க,

1921-ம் வருடத்து ஜன சங்கியை அறிக்கையை ஒரு முறை விரைந்து நோக்கினும் ஹிந்து கைம்பெண்களின் தொகையினை அறியலாம். ஐந்து வயதுக்குட்பட்ட விதவைகள் பதினாயிரவர்க்கு மேற்பட்டவரெனின் ஏனையோரைப்பற்றி எடுத்துரைத்தல் வேண்டா. இத்தகைய இழிநிலை மக்கட் பெருக்கத்திற்கு பேரிடராயிருக்கிறது. இவ்வளவு படுமோசமான விதவைத்தன்மையை, எந்த நாகரீக உலகம் ஏற்கும்.

உலகத்தில் மனிதவர்க்கத்தினருள்ளிருக்கும் அடிமைத் தன்மை ஒழிய வேண்டுமானால் பெண்ணுலகை அடிமையாகக் கருதி நடத்தும் அகம்பாவமும், ஆணவமும், கொடுமையும் அழியவேண்டும். இது நீங்கிய பின்னரே சமத்துவம், சுதந்திரம், சகோதரத்துவம் என்னும் மூன்றும் முளைத்தெழும்.

விதவா விவாக விஷயத்தில் பெருந்துயில் கொண்டிருந்த இந்தியா இப்பொழுது சிறிதளவாவது விழிப்புற்று விதவை மணத்தை ஆதரிக்க முன்வருவதும், சிலர் அதுபற்றி பிரசாரம் செய்து வருவதும் மிகவும் போற்றற்குரியது. அதுவே நாமும் வேண்டுவது.

APPENDIX

Our results at the March University Examinations, 1938

INTERMEDIATE

Number sent up : 66
Number of complete passes : 29 (with four First Classes).
Number of passes in English : 42.
Number of passes in Part II : 52.
Number of passes in Part III : 29.

B. A. DEGREE EXAMINATION

Number sent up : 12.
Complete passes : 5.
Passes in English : 7
" Part II : 9.
" Part III : 8.

Our Successful Students

INTERMEDIATE

First Class.

1. C. Ramakrishna Reddy.
2. J. K. Ramasubrahmanyam.
3. V. S. Lakshminarayana Sastri.
4. A. Sitaraman.

Second Class.

5. S. K. Madhusudhana Rao.
6. V. G. Narasimha Reddy.
7. R. G. Narayana Raju.
8. B. Ramachandrayya.
9. M. Seshanarayana Chetty.
10. B. Sivarama Rao.
11. S. Subba Reddy.
12. T. S. Subrahmanyam.
13. U. Unkula Rao.
14. B. Vasudeva Rao.
15. J. Venkataramana Naidu.
16. R. Venugopala Naidu.
17. B. Narayanamurti.
18. V. K. Dutta Sarma.
19. B. Narayana Shenoy.
20. M. Konda Reddy.
21. K. Narasimha Rao.
22. M. Narasimhulu Chetty.
23. B. Jayaraman.
24. M. V. Krishnamurti.
25. K. Muhammad Hussain.
26. T. Narasimha Bhat.
27. B. Narasimha Reddy.
28. U. Subba Reddy.
29. Miss A. N. Machamma.

B. A.

Complete Passes.

1. C. Venkatakrishna Reddy.
2. R. Dhanaraj (II Class in Economics).
3. G. Lakshminarayana Rao (II Class in English).
4. K. Ramachandra Rao (II Class in Telugu).
5. M. Subrahmanyam.

Printed by E. V. Ramakrishnan, B. A., at The Scholar Press, Palghat
and published by H. Sunder Rao, M. A., at Madanapalle.

శ్రీ రామ

“ తేజస్వినావధీతమస్తు ”

శ్రీమదాంధ్ర

సారస్వతపరిషత్పత్రిక

సంపాదకుండు

విద్వాన్ దర్భా వేంకటకృష్ణమూర్తి, ఎం. ఏ.

సంపాదకీయము.

ఆదిదంపతుల బ్రహ్మానందసంధాన
సరణి కెయ్యది యయ్యె సాధనంబు
ఆంజనేయాదుల యద్భుతశక్తికి
మూలకారణమౌచుఁ గ్రాలె నెద్ది
ఆదికవీశ్వరుండైన వాల్మీకి కే
నామాక్షరముల ధన్యత ఘటిల్లె
ఏ నామ మేప్రొద్దు నెద నిల్పి గోపన్న
కష్టపరంపరల్ గడచె నిట్టె

అట్టి వైష్ణవశైవమంత్రాత్మకంబు
క్రూరరాక్షసమాయావిదారకంబు
కోరి జపియించువారికిఁ దారకంబు
రామనామంబు దా నిత్యరక్ష మాకు.

చాటువులు.

విద్వచ్ఛిరోమణి పాశ్చాత్యవిద్యాప్రవీణ పం. బాలకృష్ణమూర్తి.

కం. శ్రీకృష్ణా! నీ సతి ర
త్నాకరు గాదిలి తనూజ యనిశ మురమునం
దే క్రియ సల్పక యుండుట
నాఁకలినా? వెన్నదొంగ వైతివి చెపుమా!

కం. తెలిసెన్ నీలిమ హేతువు
పలుమఱు నీ దేహకాంతిఁ బరికింపన్ గ
జ్జలయుతగోపీలోచన
ములఁ జుంబించుటయె కాదె? మోహనకృష్ణా!

కం. అరవిందంబా! తులసీ
లరూపముల నీ మహిమము లవమైనన్ లే
దరయన్ మిళిందబృందము
మరందధారలఁ దనుపుటె మహనీయంబా.

కం. దళముల ముకుళించుచు లో
పలికిన్ రానీయకున్నఁ బద్మమ భృంగం
బుల కేమి హాని? పూమా
మిడిగున్నలు లేవె పెక్కు మేదినిలోనన్?

శా. ఔదార్యంబు జగత్త్రియంబునను విఖ్యాతంబు, సంభూతి యం
భోధిన్, వాసము నందనంబునను, నామోదంబు గీర్వాణ సం
మోదం, బర్థివరార్థితార్చనవిధిః బుద్ధిన్ బ్రయోగింతువే
నో దాతృత్తమ! నీ గుణంబు లగు లోకోత్తంసముల్ స్వర్ద్రుమా

బక-హంస సంవాదము.

బక —చరణాస్యంబులు శోణము! ఈ వెవరు?
హంస—హంసన్.
బక —వాసమో?
హంస—మానసంబు.
బక —రసన్ మించి యదేమి?
హంస —స్వర్ణజలజంబుల్; నీరు పీయూషము;
ఆ సరసీతీరము రత్నఖండచితమున్
స్వర్భూరుహాలంకృతంబు.
బక —అరయన్, నత్తలో?
హంస — లేవు.
అనఁగా నా బకము లా హంసను జూచి గేలిగా నవ్వెను.

మ. చరణాస్యంబులు శోణ, మీ వెవరు? హంసన్, వాసమో? మానసం
బు, రసన్ మించి యదేమి? స్వర్ణజలజంబుల్ నీరు పీయూష మా
సరసీతీరము రత్నఖండచితమున్ స్వర్భూరుహాలంకృతం,
బరయన్ నత్తలో? లేవు. నాన్ బకము లా హంసన్ నగెన్ గేలిగా.

కం. ముల్లోకపాలనాభర
మెల్లప్పుడు పూనఁ దాప మెచ్చుటఁ గాదే
చల్లని మున్నీటన్ నీ
వుల్లాసముతోడ నిద్ర నొందెదు కృష్ణా!

వినోదకథ.

ఎల్. సి. తిమ్మప్ప, (ద్వితీయ కక్ష్య).

ద్విపద. రాయవరం బేలు రా జొక్కనాఁడు
మేడపై నిదురించి మేల్కాంచి ప్రక్క
కిటికీతలుపు తీసి క్రిందికిన్ జూచె.
ఒక బాలుఁ డా వీధి నొగిఁ బోవుచుండి
తలను పైకెత్తి తా ధరణీశుఁ జూచె.
పృథ్వీశ్వరుం డంత వెన్కకున్ మరలఁ
దలుపు తటుక్కనన్ దలకుఁ గొట్టుకొనె,
ప్రభువు కోపంబుతో భటులను బిల్చి
యీ బాలకుని మోము నేఁ జూచినంతఁ
దలకు దెబ్బ తగిలెఁ దల్లడంపడఁగ
నెవరు చూచిన వీని నిట్టులే యగును
గావునన్ మీరలు గ్రక్కనన్ వీనిఁ
గానకుం గొంపోయి ఖండించి రండు
అని పెట్టిదంబైన యాజ్ఞ యొసంగె.
భటు లా యుదంతంబు బాలకుతోడఁ
దెలిపి, రమ్మన, వాఁడు తెగువతో—నేను
రాజుతో మాటాడి రయమున వత్తు
రం డని—కొనిపోయి రాజేంద్రుతోడ
నిట్లనెఁ దన తెల్వి యేర్పడ నచట
"భూవరా! నా పాడుమొగమును జూడ
నపశకునంబుగా నయ్యె గాయంబు
అనుచు నా తలఁ దీయ నాజ్ఞ చేసితిరి

నేఁడుదయంబున నే నిద్ర లేచి
వచ్చుచు మొదట మీ బంగారుమోముఁ
జూచిన ఫలమేమి? చూడుఁడు! నాకుఁ
దలయె నిల్వకపోఁవు దనువుపై నిపుడు
దీనికిఁ దగు శిక్ష తెలియంగరాదు"
అనిన నాతని మాట లాలించి ఱేఁడు
తన తెల్విలేమికిన్ దగ సిగ్గు నొంది
యా శిక్ష మానిచి యా బాలకునకు,
ఆ బుద్ధిసూక్ష్మత కాత్మలో మెచ్చి
సర్వశాస్త్రంబులం జదివించి వానిఁ
దేకువతోడ మంత్రిగ నుంచుకొనియె.

వినోద పద్యములు.

ఆ. వె. "కాయమీఁద మ్రాను గడు రమ్యమైయుండు
మ్రానిమీఁద లతలు మలయుచుండు
లతలమీఁద ప్రేళ్లు లలిఁ బర్విడుచు నుండు
దీని భావ మేమొ తెలియఁజెపుఁడ!"

ఆ. వె "దేహమెల్లఁ గనులు దేవేంద్రుఁడును గాఁడు
నరునిమీఁద నెక్కి పరఁగ వచ్చుఁ
దనకు నుసురు లేదు తవిలి జీవులఁ జంపు
దీని భావ మేమొ తెలియఁజెపుడ!"

సరసిజము.

ఆర్. టి. మాల్ రెడ్డి, (ద్వితీయ కక్ష్య).

సీ. యమమును దమమును నాదిగాఁగల సత్త్వ
గుణసమితికిఁ బట్టుఁగొమ్మ లనఁగ
బరఁగి యతులితతపఃక్లేశమున కోర్చి
యిడుమల నెన్నేనిఁ గుడిచి తుదకు
నేనిఁ గానఁగలేరో మహానులు నట్టి కే
శవు గర్భమందు నెలవును గంటి.
నిఖిలచరాచరనిచయంబునకు సృష్టి
కర్తయౌ బ్రహ్మను గన్న నెలవు
నీవ యైతివి, యెన్నఁగానేర్తుమటవె?
నిఖిలలోకమ్ములం బూజనీయమైన
నీదు మహిమంబు, కిల్బిషపాదపముల
నీఱు సేయంగనేరవే? నీరజంబ!

కం. కేవలముఁ గనులపండువుఁ
గావించు టటుండ నేర్వఁగాఁదగినవి యె
న్నో వరగుణములు గూఢము
గా వెలయున్ గమలమందుఁ గాంచుకొలందిన్.

చ. కులమునఁ గాదు, కాదు మఱి కోటిధనంబున గల్గినన్, నరుం
డలఘుగుణప్రపూర్ణుఁడున నార్యసుపూజితుఁ డౌట, నల్లదే
జలజము హీనపంకమున జన్మమునందియు వర్ణనాదులన్
జెలువుగ సత్కవీంద్రులకు సేవితమౌఁగద! సుందరాకృతిన్.

కం. నీరమునందే యుండియు
నీరము తను నంటకుండు నీరజ మన, సం
సారంబునంద యుండియుఁ
దా రాగం బెనయఁజనదు ధన్యుం డెందున్.

తే.గీ. క్షీరమును జేరి నీరంబు సేవ్య మగును
సుజనులను గూడి కుజనుండు సుజనుఁ డగును
జలజదళసంస్థితమ్మగు జలము దోఁచు
గాదె! కమనీయతరమౌక్తికంబుకరణి.

మ హృదయేశుం డెటకేనిఁ బోవ మది నెంతే ఖిన్నయౌ సాధ్వికిన్
వదనం బెంతయుఁ గాంతి దక్కుటది గొప్పా? చిత్రమా? పంకజం
బది భానుం డపరాబ్ధి కేఁగ ననివార్యంబైన సంతాపముం
గదురన్ మోము వికాసమున్ దొఱఁగదే! గాఢానురాగమ్మునన్.

తే.గీ. ధనము భోగంబు యౌవనంబును నితరసు
ఖమ్ము లన్నియుఁ దుదకు దేహమ్ముగూడ
శాశ్వతము లెప్డుఁ గా, వతిక్షణికములగు
సరసిజదళగతజలంబుచందమునను.

కం. ఏలా మృగమదమా! యిటు
జాలిం జెందంగఁ బంకశంకన్ నిన్నున్
గూళలు విడువఁగ, భూమీ
పాలురు నిను గౌరవించువారలు లేరే?

ప్రాస్తావికము.

విద్వాన్ దర్భా వేంకటకృష్ణమూర్తి, ఎం. ఏ.

కం భువిఁ గాళీదాసాదులుఁ
గవులే, మఱి యేముగూడఁ గవులమె, వహ్వా!
నవరత్నములును ఱాళ్ళే
శివశివ! ఱాల్ గూడ ఱాళ్ళె, చెప్పఁగనేలా?

కం. శాక మ్మొక్కటెయయ్యున్
బాకము భేదించుచుండుఁ బాచకులీలఁదిన్;
వాకులు సమమ్ములే యగుఁ
గా కటు, కావ్యమ్ము వాసిఁ గనుఁ గవిలీలఁదిన్

తే గీ. కాకియున్ నల్లె నల్లెగా! కోకిలమును
రెంటికిన్ భేద మేమొకో యంట దగునె?
అల వసంతర్తు వద్ది సంప్రాప్తమైనఁ
గోకిలము కోకిలమె, కాకి కాకియె కద.

తే.గీ. వాకిటను నిల్చి యే పొద్దుఁ గాకి యద్ది
కావు కా వని యఱచునుగాక వినఁడు,
కో యటంచును నేడనో కూయునట్టి
కోయిలన్ బ్రీతి నాలించుఁ గోవిదుండు.

కం. ఒర వెట్టిన మఱి గొట్టినఁ
బొరయదు హేమమ్ము ఖేదమున్ దాహమ్మున్,
గురివెందతోడఁ దుల నిడి
సరితూచినయపు డదేమొ సంకటపడుఁగా!

కం. ఫలమా? పుష్పమ? పత్రమ?
కల దేయది నీకు? కంటకంబులె కా! నీ
నిలువెల్లను, నేమే మీఱఁ
గల వని నీ చెంతఁ జేరఁగలమే? తుమ్మా!

తే.గీ. అల యనంతమ్ముబలె మేను గలుగనేమి?
ఎన్ని రత్నా లమూల్యమ్ము లున్ననేమి?
పీసమంతేని ఫల మున్నదే? సముద్ర!
నోటికిం బోదు నీ నీర మేటి కవ్వి?

తే గీ. ఏల యీలీల గోల యాభీలముగను
సిగ్గొకింతేని లేదె యిస్సీ! సముద్ర!
దారి నోరెండ డస్సి నీ తీరమందుఁ
బాంథు లల్లాడుచున్నారు బావికోఱకు.

తే గీ. తగిన రత్నాల నేమి యధఃకరింతు
తృణములన్ మూర్ధమందు ధరింతు వౌర!
దోస మన్నను నీదె కాదే సముద్ర!
యెందు రత్నంబు రత్నమే, తృణము తృణమె.

కం. కుంభంబది పరిమితమగు
నంభస్సుం దాల్పుఁగాని యంభోనిధినే
కుంభభవుం డదె క్రోలెన్
గుంభిని గుఱు మించు పుత్రకుం డుండుఁగదా!

కం. ధారాధరమా! యేలా
పారావారమున వృధగ వర్షించెద? వ
య్యారే! చిరాశ్రితము నిం
తారయ వేకకణతృప్తమౌ చాతకమున్.

కం. ఒక్కటి రెండుగఁ జేయున్
బెక్కురు విలుకాండ్రు గలరు పృథ్వీస్థలిలో
నిక్కము చక్కెరవిలుకాఁ
డొక్కఁడె విలుకాఁడు రెంటి నొక్కటిఁ జేయున్.

తే.గీ. కాకబకఘూకభేకకోకంబులార!
కేలు మోడ్చి యిదే మిమ్ము వేఁడువాఁడ
నఱవకుండుఁ డొకించుక కరుణ యుంచి
హాయిగా నదె కోయిల కూయఁదొడఁగె.

తే.గీ. ఎన్ని మంచి గుణా లవి యున్న నేమి?
చెడు గుణం బొండు వస్తువుల్ జెఱచివైచు
నెల్ల గుణములు గల్గి వెల్లుల్లి జగతి
నిందితము గాదె? దుర్గంధ మొందుకతన.

తే.గీ. నీతిగల పక్షి యన నొక్క చాతకంబె
నెగడుఁగా కది దీర్ఘాయు వగుచు జగతి
దప్పి యైనప్పు డింద్రునే తప్ప నొరుని
దేహి యని వేఁడఁబోదు లేదేని మడియు.

కం. సుగుణాన్వితు లమలాత్ములు
నగువారికిఁ గోపమేని యందంబే యౌఁ,
దగఁ బరిమళపరిపూర్ణం
బగు కాశ్మీరమున కింపె యగుఁగద చేఁదున్.

కం. బిసముల నాహారింతువు
బిసినీపత్త్రిమ్ములందు విహరింతువు, బల్
రసవంతము నమలము నగు
రసమున్ ద్యజియింతు వేలరా? రాయంచా?

కాఫీ పురాణము.

[ఇయ్యది—ప్రస్తుత విద్యార్థినీ-విద్యార్థులయు సోదరీ-సోదరులయు ఉపయోగార్థము—శ్రీ రామకృష్ణ-సీతారామ సోదరకవుల శతావధానము నుండి కైకొనఁబడినది].

అనుష్ఠానము.

అస్య శ్రీ కాఫీ దేవతా మహామంత్రస్య
అయ్యర్-ఋషిః—శిరసి
కాఫీక్లబ్-ఛందః—లలాటే
ఆంగ్లభాషా-దేవతా—హృదయే
కాం-బీజం—నాభౌ
ఫీం-శక్తిః—గుహ్యే
సీకాయపొడీతి-కీలకం—పాదయోః
సకలజనధనాపహరణార్థే—వినియోగః

కోకో—అంగుష్ఠాభ్యాం నమః
టీ—తర్జనీభ్యాం నమః
ఓవల్‌టిన్—మధ్యమాభ్యాం నమః
సాగా—అనామికాభ్యాం నమః
బ్రాంది—కనిష్ఠికాభ్యాం నమః
విస్కి—కరతలకరపృష్ఠాభ్యాం నమః

ఏవం హృదయాది విన్యాసః

ఉపమా—హృదయాయ నమః
ఇడ్లి—శిరసే స్వాహా
పెసరదోసె—శిఖాయై వషట్
మైసూరుపాక్—కవచాయ హుం
లడ్డూ-బూంది-పకోడి—నేత్రత్రయాయ వౌషట్

మసాలవడ—అస్త్రాయ ఫట్
కప్-ప్లేట్ మధ్యే—దిగ్బంధః

ధ్యానం.

శ్లో. జాతం లండనునామ దివ్యనగరే
స్నేహం చ శ్వేతాననైః
ఆనీతం పరదేశవర్తకజనైః
విద్యాపణే వర్ధనం
చూర్ణం మ్లేచ్ఛవధూటికాకరతలైః
పాకం చ జ్వాలాముఖే
సంసేవ్యం నవనాగరైశ్చ సుఖనైః
వందే చ కాఫీప్రభుమ్

మూలమంత్రమ్.

మాహిషీక్షీరాయ విద్మహే
శర్కరాగుడాయ ధీమహి
తన్నో కాఫీదేవతా ప్రచోదయాత్.

విధి.

శ్లో. త్రికాల మేకకాలం వా జపేత్ విద్వాన్ సునిశ్చలః
పీత్వా పీత్వా పునః పీత్వా స్వర్గలోక మవాప్నుయాత్.

శ్లో. కాఫీతీర్థసమం తీర్థం ప్రసాద ముపమాసమం
అయ్యర్ సదృశదేవేశః న భూతో న భవిష్యతి.

ఇతి కలిమాహాత్మ్యే కాఫీదేవతామంత్రోద్ధారం
నామ ప్రథమః పటలః.

[సశేషము]

యోగ్యదాయము.

ఎ. అడవిరెడ్డి, (ద్వితీయ కక్ష్య).

సీ. శ్రీలతోఁ దులఁదూగి శ్రీహరికిం గేళి
భవనమై కనులపండువు నొనర్చు
నొక పట్టణంబునం దుత్తమచరితుఁడొ
నోడవర్తకుఁ డుండెఁ, బ్రోడతనము
మెఱయ శిష్టపథము మీఱక చాల ద్ర
వ్యంబు సంపాదించి యతఁడు సంప్ర
మోదితాత్ముండయి సాదరమ్ముగఁ దన
తనయుల రావించి యనియె నిట్లు

"న్యాయపద్ధతి గడియించినట్టి నాదు
ధనము మీకే నొసంగెదఁ, దండ్రి విత్త
మనుభవింపంగ నర్హులు తనయు లగుటఁ
జేకొని యవల నన్నుఁ బోషింపరయ్య!"

కం. అన విని వారలు "జనకుఁడు
మనియుండెడునపుడె ధనము మన కొసఁగెఁగదా"
యని "వహ్వా" యని ప్రమోదం
బునఁ గైకొని రంత ద్రవ్యమున్ దోడ్తోడన్.

తే.గీ. కైకొనియుఁ దండ్రి నొక కొంతకాల మాద
రమ్మునన్ జూచుచుండ, ధనమ్ము కొఱఁత
పడియె నించుక; దానితో వర్తకునకుఁ
బూర్వగౌరవ మంతయుఁ బొల్లువోయె.

మ. కడుపారన్ భుజియింప నన్నమును దాఁ గట్టంగఁ బుట్టంబులున్
ఇడుముల్ భారముగాఁ దలంచి వణిజున్ హేయంబులౌ చూడ్కులన్
కొడుకుల్ సూచిరి నీచబుద్ధులగుటన్ గ్రోధాత్ములై ; యాతఁడున్
గడు దుఃఖంబునఁ గ్రాఁగెఁ బుత్త్రుల కృతఘ్నత్వమ్ము త న్నేఁచఁగాన్.

తే.గీ. పిదప నిట్టులు తలపోసె వెడఁగు వృద్ధుఁ
"డౌర! ధనలోభ మెంతయు నతిశయింప
ననదఁ జేసిరి నన్నా తనయు లిపుడు
కొఱవితో వెఱ్ఱినై తల గోఁకికొంటి!

కం. ధన మార్జించిననే కద
తనయులు సతి బాంధవులును దవిలి కొలుతు, రా
ధనమున్ గోల్పోయిన మను
జునిఁ జీకిఁగొన రెవరును, జోద్యము తలఁపన్.

తే.గీ. ఖలు లపాత్రులుఁ గడుఁ గృతఘ్నులును నైన
వారి కుపకృతిసేఁతయుఁ, గ్రూరములగు
విషధరంబులఁ బాల్వోసి పెంచుటయును,
నొక్క చందమ్మకా యెందు నక్కటకట!

కం. ఇంతకు, మించినదానికిఁ
జింతింపఁగ నేల?" యనుచుఁ జిత్తంబున నే
వంతయు లే కొకగతి శ్రీ
కాంతుని నెమ్మదిని నమ్మి కడపె దినంబుల్.

తే.గీ. కడచె నొకకొంతకాల మిక్కరణి, నంత
మున్నెపుడొ మున్గిపోయిన ముద్దునౌక
శ్రీశు కృపచేత రేవునఁ జేరె; వృద్ధుఁ
డద్ది తన దంచు గుర్తించి హర్ష మొంది.

కం. దానిం డాయం జని తన
మేనన్ బులకాంకురములు మేకొనుచుండన్
దా నాత్మజుల కొసంగిన
దానికి ద్విగుణంబుగాఁగ ధనమున్ గనియెన్.

తే.గీ. దానిఁ జేకొని యాతఁ, డాత్మజుల క్రూర
కార్య మెప్పుడుఁ దన మదిం గలఁచుచుంటఁ
జిల్లిగవ్వేని వారికిఁ జిక్కకుండు
నట్టు లొక యయఃపేటికన్ బెట్టుటయును.

చం. తనయులు వారి కాంతలును దద్దయు నాస జనింప, వర్తకున్
వెనుకటి వృత్తి మాని కడు వింతగున ట్లఖిలోపచారముల్
వినయముతోడ సల్పి, మఱి పెక్కుతెఱంగులఁ బ్రీతుఁ జేసి;
రెప్డును సిరిగల్గువారికద పూజితు లిమ్మహిలోన నెమ్మెయిన్.

తే.గీ. ఇట్లు వృద్ధవణిజుఁ డిమ్ముగాఁ జిరకాల
ము మని తుదకుఁ బ్రాణములను బాయఁ
దనయు లాత్మఁ బొంగి, ధనముండు పేటికఁ
దెఱచి యాత్రముగను దేరిచూడ.

తే.గీ. కనుఁగొనంబడెఁ దొలుదొల్త జనకలిఖిత
మైన కాగిత మొక్కటి, దాని విప్పి
యందుఁ గలయట్టి వాక్యమ్ము లంద ఱిట్లు
చదువఁ దొడఁగిరి డెందముల్ సంభ్రమింప.

"తే.గీ. అర్థ మంతయు నేను ధర్మార్థ మొసఁగి
తిని ననాథరక్షణశాల కొఱకు, నిచట
నది కృతఘ్నులౌ పుత్త్రుల కీయఁదగునొ
యడియ యుంచినవాఁడ సమ్ముదముఁ గనుఁడు".

కం. అల పేటికలో వారలు
శిలాసమూహమ్ముఁ గాంచి చిత్తములందున్
గళవళపడి రక్ష్యక్షిత
ఫలము లభింపమి విషాదవార్ధి మునుఁగుచున్.

మ॥ హాదిదంతంబుల నుండు నందు రిల మత్తానేకపానీకముల్
కరిణీయూధము లన్ననో యబలలున్ గారుణ్యపాత్రంబులున్
హరిణంబుల్ గడు భీరువుల్ గనఁగ సామ్యంబున్నె?, యారా యిఁ కె
వ్వరియం దా హరి చూపు నిస్తులనఖప్రావీణ్య మిప్పట్టునన్ ?

మ: అకటా! చిల్కల తీపిపల్కులకుఁ దా హర్షించునే పిల్లి?, కా
తుకముం జెందునె సింగమేన్ గనఁగఁ గస్తూరీమృగామోదమున్ ?
సుకమున్ గూర్చు మయూరతాండవములన్ బోయండు ప్రేమించునే?,
సకలంబందు గుణజ్ఞుఁ డెవ్వఁ డిట దుష్టవ్యాఘ్రభూమండలిన్ ?

పం. బా. కృ.

విమలా దేవి.

ఎం. ఎస్. నరసింహారెడ్డి. (తృతీయ కక్ష్య).

అది ప్రశాంతమైన నదీతీరము. ప్రకృతిశోభ నయనపర్వ మొనర్చుచున్నది. అస్తమించుచున్న దినకరు కిరణసహస్రము చిఱుకెరటాలతో సయ్యాటలాడుచున్నది శకుంతసంతానము తన యానందానుభవమును గిలకిలారావముమూలమున లోకమునకు వెల్లడిచేయుచున్నది.

సుశీల.—నర్మదా ! నర్మదా ! చూడవే ఆ దెసనున్న పక్షు లెంత యాఁదముగా నున్నవో ! పలురంగుల చేప లెంత యానందముతో నీట మునిఁగి తేలుచున్నవి ! చిత్రభానుఁడు పశ్చిమదిక్కాంత కుంకుమబొట్టో యన భాసిల్లుచున్నాఁడు పద్మరాగమును జేరిన గులకఱాతికిని గాంతి యబ్బునట్లు భానుఁ జేరిన యంబుదంబులును గడుంగడుఁ గాంతిమంతంబులైనవి. ఆహా ! ప్రకృతిరామణీయకము వర్ణనాతీతముగదా ! ... ... మఱచితిని. విమల ప్రతిదినమునందువలెఁ బ్రకృతిసౌందర్యమును వీక్షించి తన్మయత్వముఁ జెందక నేఁ డేలొకో చింతాక్రాంతచిత్తయై యున్నది ? (విమల వైపు చూడ్కిపఱపి) విమలా! నీ చింతకుఁ గారణము నీ నెచ్చెలికిఁ దెల్పవా ?

విమల లోలోన దుఃఖించుచుఁ జెలులఁ గనుంగొన సిగ్గుటచే నేలఁ జూచుచు బొటనవ్రేలితో నేదియో లిఖించుచుండెను.

నర్మద —పాపము, విమలకు ననురూపుఁడగు మగఁడు లభింపలే దని చింతయేమో ? ధనవిషయమున నాతఁడు సాక్షాత్ కుబేరుఁడే యనవచ్చును. కాని వయోవిషయమునమాత్రి మిర్వురకు సామ్యమే లేదు. "సర్వే గుణాః కాంచన మాశ్రయంతి"

అను నానుడిలో నెంత నిజ మున్నది! సకలసంపదలు చేకూరు తఱి నీ తన్వికి ముసలి మగండైన ... ... (అర్థోక్తిలో)

విమల.—నర్మదా! ఏటికే నీ కీ ప్రలాపములు? నా హృదయమందుఁ బ్రజ్వలించుచున్న దావాగ్ని నెవ రెఱుంగుదురు? నా తలిదండ్రులు న న్నొక ... ... (నోట మాట వెలువడక హృదయాంతరాళమందలి దుఃఖవీచిక లుప్పొంగి నయనములనుండి యశ్రుధారలుగా బయలు వెడల విమల వెక్కి వెక్కి యేడ్వసాగెను).

సుశీల.—అమ్మా! ఊరడిలుము ఊరడిలుము. పాపము, నీ విషాదమును జూడలేక భానుఁ డదిగో యస్తంగతుఁడైనాఁడు ఇండ్లకు మఱలుదము. లెమ్ము. లేకున్న మనల వెదకికొనుచు జననీజనకులే తెంతురు.

II.

అది నిశ్శబ్దమైన గది. దీపము మిన్కుమిన్కనుచున్నది ఒండు దెసఁ గాంతి దఱిగి యిందుపడక విమల కన్నీరు గార్చుచు నవనతవదనయై నిలుచున్నది. ఆమె తలిదండ్రులు లక్ష్మీదేవియు, నారాయణమూర్తియు నాసనముల నధిష్ఠించియున్నారు.

నారాయణమూర్తి.—విమలా! నేఁ జెప్పు హితమును జెవి యొగ్గి వినుము. తలిదండ్రులమగు మా యాజ్ఞ నుల్లంఘించి మన కులమునకుఁ గళంకమును దేవలదు. "మాతృదేవో భవ," "పితృదేవో భవ" యను వాక్యములు నీకుఁ దెలియనివి గావుగదా! ఏదియో కొంత విద్యఁ బడసినమాత్రముననే యిట్లు వర్తింపఁదగునా?

లక్ష్మీదేవి.—నీ వీ రీతి నొనరింతు వని కలనైనఁ దలంపమైతిమిగదా విమలా! ఆతని మునిమిక్కై విచారించి సిరి రా మోకా లొడ్డదవా? ఆతనికిఁ దృతీయపరిణయ మని చింతింపకుము. భోగ

భాగ్యములతోఁ దులఁదూఁగుచుండగలవు. ఎక్కువ గౌరవప్రతిష్ఠలు గలవాఁడు. ఎంతో దూర మాలోచింపకయే మే మిట్లు చెప్పుదుము [illegible] మా మాట వినుము. బాగుగా నాలోచించుకొనుము.

విమల.—అమ్మా! మీరు నుడువునది హిత మననేరను. నన్ను మన్నింపుఁడు. మీరు "మాతృదేవో భవ," "పితృదేవో భవ" అని చెప్పితిరే కాని "కన్యా వరయతే రూపం" మ్మని [illegible] నా జీవితమును దుఃఖభాజన మొనర్పకుందురుగాక యని పలుమాఱు వేఁడుచున్నదానను. తండ్రీ! ....

నారాయణరావు.—బిడ్డా! నీ మంచికే మే మిట్లొనర్పనెంచితిమి. సమ్మతింతు వని తలంచితిమి. నిన్ను విద్యావంతురాలినిఁ జేసినందులకు ఫల మీ రీతిగాఁ బరిణమించినది. ఈ పరిణయముమాత్రము తప్పదు. తండ్రి నగుట నింపు నాకు సర్వాధికారము గలదు. చక్కఁగ నాలోచించుకొనుము.

(భార్యవైపు తిరిగి) లక్ష్మీ! ఇఁకఁ బోవుదము రమ్ము. పదునొకండు గంటలు కావచ్చినది.

(విమలను జూచి) అమ్మాయీ! పొమ్ము. నీవుగూడ శయనింపుము.

ఇఁక నాఁగదియందు విమల యొంటరికత్తె. ఆమె యూపొందిన విచారమో యనఁ గన్పట్టుచుండెను. కంటిపై ఱెప్ప వేయక యాలోచనా ప్రపంచమున సంచారముఁ గావించుచున్నది. చీమ చిటుక్కుమనినను వినఁబడునంతటి నిశ్శబ్దసమయ మది. విమల కన్నులలో బ్రహ్మాండమంతయుఁ దలక్రిందుగాఁ దిరుగుచున్నది. దుర్భరము! దుర్భరము!

III.

పరిణయము కానున్నది భాగ్యవంతునకు. పెండ్లికూఁతురో చక్కని చుక్క. వివాహమహోత్సవమునకై వచ్చి బంధుగు లందఱు నింట నిండియున్నారు.

ఉన్నట్టుండి నారాయణమూర్తి గృహమున నొక కేక వెలువడినది. విమల గదినుండి యయ్యది వెలువడినట్లు తోఁచి యామె తలిదండ్రులు బంధుగులు నచటికిఁ బరువెత్తిరి. గది తలుపు బంధింపఁబడియుండెను. ఏమియుఁ దోఁచక వారా తలుపును బగులఁగొట్టి లోని కేఁగిరి. ఏ మున్నది! విమల మోము కాంతిహీనమైనది, పాదములు చల్లఁబడినవి, కన్నులు తేలిపోఁదొడఁగినవి. "నే నొల్ల" నని బిగ్గఱగ నఱచి విమల కన్నులు మూసికొన్నది. మృత్యుదేవతలో లీనమైనది.

తల్లి మూర్ఛిల్లి కొంతవడికి సేదదేఱి యేడ్వసాగినది. తండ్రి యనుతాపమున కంతము లేదు, తుదకుఁ గొమార్త శవమునకుఁ జేరువనున్న లేఖను దీసికొని యాతఁ డిట్లు చదువఁదొడంగెను :—

"ప్రియమైన జననీజనకులకు—మీ యనుంగుఁగూఁతురు విమల నమస్కరించి చేయు విన్నపము. నే వరించినవానికిఁ గాక యే ముదుసలికో నన్ను గట్టఁబెట్ట నెంచితిరి. ధనము నాసించితిరే కాని మీ కుమారి యావజ్జీవము వైధవ్యదుఃఖమునకుఁ బాల్పడవలసివచ్చు నని విచారింపరైతిరి. నా మనోగతాభిప్రాయమును నేఁ దెలుప నాఁడుబిడ్డలకు విద్యనేర్పించుట యనర్థదాయక మంటిరి. పురుషునకువలె స్త్రీకి స్వాతంత్ర్యము కూడ దంటిరి. ఇట్టి విషమపరిస్థితియం దేమి చేయవలయునో నాకుఁ దోఁచినదికాదు. ఎంత యోదించినను నిచ్ఛకు వ్యతిరేకముగ ముసలినిఁ బెండ్లాడుటకంటె గత్యంతరము కానిపించినదికాదు. కావున నీ విషమపరిస్థితినుండి నన్ను గడతేర్పఁగలయది యొక్క విషమే యని యెంచి యిట్లొనర్చుచున్నదానను. ఈ పరిణయము కారణముగా బ్రదికి

యుండియుఁ జచ్చియు మీకు సంతాపకారిణియగు నీ మందభాగ్యను మన్నింప వేఁడుచున్నదానను. ఇఁకనేని సంఘమునందలి యీ దురాచారమును బాఱఁదోలి యాఁడుబిడ్డలకు వైవాహికవిషయమునన్నైనఁ దగుపాటి స్వేచ్ఛ నీయఁ దలపెట్టెద రని యాశించుచున్నదానను...........సెలవు."

లక్ష్మీనారాయణుల కీ ప్రపంచ మంతయు నంధకారమయముగా శూన్యముగా మిథ్యగాఁ దోఁచినది. ఏమి సేయఁగలరు? "భూతే పశ్యంతి బర్బరాః" గదా.

విమలవంటి మందభాగ్య లీ దేశమం దెందఱు గలరో!

ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః.

శా. నీలం బాయెను సిగ్గుచేత మిగులన్ నేరేడు, దానిమ్మకున్
వ్రీలెన్ గుండియ, శూలముల్ పనసకున్ జేకూరె మానంబునన్,
నాళీకేరము నీళ్లు గ్రుక్కుకొనుచున్ నక్కెన్ నగాగ్రిన భీన్,
గ్రాలంగా ఫలరాజ మామ్రము జగత్ఖ్యాతప్రసిద్ధంబునై.

శా. సానందంబుగ శాల్మలీకుసుమముల్ జక్కంగ వీక్షించుచున్
దానన్ బండును దొడ్డ పండ్లనుచు స్వాంతంబందుఁ జింతించి మే
న్నొక్కి నా ళ్లందున వేచియుండి తప మెంతో చేయఁ గీరంబు, దై
వానన్ బండగ దూదికాయ యదియున్ వాతేఱితం బాయెఁగా!

పం. బా. కృ.

వేంకటేశ్వర నవరత్నమాలిక.

విద్వాన్ దర్భా వేంకటకృష్ణమూర్తి, ఎం. ఏ.

ఉ. ఖాండవముం దహించె వృథగా ఫలభూజవిభూషితంబు నా
ఖండలసూతి; హేమపరికల్పితమై వెలుఁగొంది భూతలా
ఖండలపట్టణంబ యనఁగాఁ దగు లంకను గాల్చె వాయుసూ
నుండు; సుఖాస్పదుండును మనోహరమూర్తియు నైన పుష్పకో
దండుని శంకరుండును వృథా దహియించెను; నంతె కాని భూ
మండలమందు మానవుల మాడ్చు దరిద్రతనుం దహింప నొ
క్కఁడును గానరాఁడు మొనగాఁ డవురా విధి! వేంకటేశ్వరా!

చ. హితు లహితుల్ గటా!, గుణవిహీనులు యోగ్యులు, జారు లార్యులున్,
బతితులు మార్గదర్శకులు, పండితవర్యులు భావశూన్యులున్,
నుతచరితుల్ కుబుద్ధు, లల నోముగలారలె పూరుషుల్, విధే
యత యసమర్థలక్షణ, మయారె! కలిం విపరీతచర్య, లీ
క్షితి నిఁక నేఁ జేరిసను సిగ్గగు నగ్గగు వేంకటేశ్వరా!

ఉ ఆదర మన్న సున్నగద!, యాప్తుల సంగతి మున్నె లేదుగా!,
లేదుగదా! శుచిత్వ మది లేశమునేనియు, బుద్ధి మాఱఁగాఁ
బోదుగదా! లవంబయినఁ బుట్టెడు బాధలు చుట్టుముట్టినన్,
వాదున కే శాంతయును బాటిలఁబోదుగదా! యొకప్పుడేన్,
గా దనువారు లేరుగద! కార్యము లెట్టివి యాచరించినన్,
రాదుగదయ్య! సత్య మది నాలుకకుం గలలోననేని, దా
మోదర! శాంతి యన్న నది యూహయొనర్పుట కేని లేదుగా!,
మోదము! మోక్షమో తుదకు మోసము! తేల్చవె! వేంకటేశ్వరా!!

ఉ. చెప్పఁగలాఁ డెవండు? మఱి చెప్పినఁ జేసెడివాఁ డెవం? డిసీ!
తప్పదుకూఁత లన్నియును, దథ్య మిదంతయు నీ విలాస మం
చొప్పగ నాత్మలో నరయకున్కి స్వతంత్రతఁ బూను జీవులన్
దిప్పలఁ బెట్టెదే యవుర! దెబ్బలఁ జేయుచు వేంకటేశ్వరా!

ఉ చెప్పెడు మాటకున్ మఱియుఁ జేసెడు చేఁతకుఁ బొత్తు గానరా
నప్పుడు నోరు మూసికొన కందఱకున్ మడిగట్టికొన్నయ
ట్లొప్పను నీతిపన్నముల 'నేకరువెట్టుట' యెందుకో? యిసీ!
తుప్పున మోముపై నుమియదో మఱి లోకము? వేంకటేశ్వరా!

పూఁడు సాధువర్తనము, బోధ మొనర్చును నీతిపన్నముల్,
మానఁడు దుష్టవాసనల, మాన్యతఁ గాంచ శ్రమించు రేపవల్,
కానఁడు క్రిందు మీఁదు, మొనగాఁడ నటంచుఁ దలంచు, నిస్సిరో!
తానును నొక్క మానిసియె? తా నొక రొట్టెయె? వేంకటేశ్వరా!

చ. చెఱుగు లొనర్చు దుండగపుఁజేష్ట ల వేరికిఁ గానిపింప వె
య్యేఁడల, నదేమి బాధితు లొకించుక నోరు మెదల్పరేని బల్
గొడవ యొనర్తు రందఱును, గుట్టిన తేల్ గుణవంతురాలె, యే
డ్పెడిదియె వెఱ్ఱిముండయఁట! చెప్పెడిదేమిఁక? వేంకటేశ్వరా!

ఉ నమ్మఁగఁదగ్గ వ్యక్తియె కనంబడఁ డెట్టి నికృష్టకాలమో
యమ్మక చెల్ల! ప్రాణమిడునట్టులె తీయఁగఁ బల్కుచుం బ్రజ
స్రమ్మును లోన గోతులను ద్రవ్వుచునుందురు, గోముఖంపు వ్యా
ఘ్రమ్ములతో మెలంగుట కరమ్ము శ్రమ మ్మది వేంకటేశ్వరా!

ఉ ఎంతటి సిగ్గుమాలిన పనేనియుఁ జేయఁగ రోయ రెందుఁ గా
సం తవకాశ మబ్బిన ధనార్జనసేఁతకు, గుడ్డ విప్పి యూ
రంతయు నేఁగు మన్ననుం దయారె, యయారె! కలిప్రభుండె తా
నింతకు మూలమా, నివరి నేమనఁగావలె? వేంకటేశ్వరా!

చం. "మనసిజు మామ మామ యభిమాన మడంచినవాని మామ నం
దనుని విరోధి నందనుని నందను సుందరి మేనమామఁ జం
పిన జగజెట్టి పట్టిఁ బొడిచేసిన శూరుని తండ్రిఁ గన్నగన్
గొనిన ధరాధినాథుని తనూభవుఁ డాయువు మా కొసంగెడున్."

191380

JL
QM, Lu, m216.M, N31
N38

బ్రిటానియా ముద్రాక్షరశాల, మదనపల్లె.